గొప్పవారితో గుసగుసలు

నన్నయభట్టు

కీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

[తాటాకులింట్లో అలికిన సానట్లో సావిడివెడల్పు తిన్నెమీద తుంగ చాప. దానిమీద కరణీకపు మేజాబల్లముందు విభూతిరేఖలు, రుద్రాక్షమాల, తెల్లని బట్టలు ధరించి తాటాకులను శుద్ధిచేస్తూ నన్నయభట్టు. అట్లాగే ప్రక్కన మరొక మేజాబల్లముందు గూర్చుని ఏదో పనసలిసూ నారాయణభట్టు.]

నేను—(ప్రవేశించి. సాష్టాంగ దండప్రణామము)

నన్న—బ్రహ్మార్పణమస్తు. లే నాయనా: ఎవరు నీవు?

నే—బ్రాహ్మణులం—కృష్ణాతీరం.

న—(చాపపరిచి) ఇట్లా కూర్చో. మూడు మట్లాచ్చాటట,

నే—చిత్తం. తమ దర్శనం కాకపోవడం చేత మళ్లీ వచ్చా.

న—కాకేమీ తీరదు. శ్రీవారికి రాజకీయ వ్యవహారాలు తలస్థించినప్పుడు తప్ప విశ్రాంతి యుండదు. నేనేమో వారికి పశ్చిమచాళుక్యుల రాయబారం తటస్థించబట్టి కొంచెంవెళికి ఉన్నాను. నీ బస యెక్కడ?

నే—పంటపూటింట్లో

న—పర్దు నీవిక్కడున్నన్ని రోజులూ, మా యింట్లో నుండాలి. అది మా వృత్తిలో జేరిన విషయం.

నే—చిత్తం.

న—నీ రాకకు కారణం?

నే—తమ దర్శనం జేసుకొని సందేహాలు తీర్చుకోవడం. వారెవరు?

న—వారు వేరుగారు. నావంటివారే; నారాయణభట్టు: నా సహాధ్యాయి. సర్వవిషయాల్లో నాకతనికి సహాయము: వారిల్లు మా యింటి ప్రక్కనే. నీ సందేహాలన్నీ జంకు గొంపలేకుండా సడుగవచ్చు.

నే—కృతార్థుణ్ణి: అయితే మనవి చేసుకొంటా. తమ భారతాంధ్రీకరణం పూర్తికాలేదేమంటి?

న—ఎట్లా పూర్తౌతుంది? భారతమొక మహాసముద్రం, పద్దెనిమిది పర్వాలగ్రంథం. నేను పెద్దవాణ్ణైంతర్వాత తలపెట్టా నా మహాకార్యం; ఏం పూర్తిచేస్తానో ఆబ్బా అనుకొంటూనే మొదలెట్టా. ఆరణ్యపర్వం ముగించకుండానే ఆపివెయ్యాలిసొచ్చింది. మా నారాయణం తోడు లేకుంటే నే నా ఆదిపర్వంతోనే ఆపేవాణ్ణి.

నా—నాయనా, ఈయన మాట నమ్మకు. అందరితో నట్లాగనడం పరిపాటయిం దీయనకు. లేఖన విషయంలోదప్ప నీయనకు నా సహాయం లేదు.

న—అదేమన్నమాట, ఊహ కెలుసుకొన కలసినయెడల దోడగల బుద్ధిమంతుడవు. వస్తువిషయ మట్లావుంటే.

ఉ. సారమతిం గవీంద్రులు
ప్రసన్న కథాకవితార్థ యుక్తితో
నారసి మేలునా నితరు లక్షర
రమ్యత నాదరింప, నా
నా రుచిరార్థ సూక్తినిధి
నన్నయభట్టు తెనుంగునన్ మహా
భారత సంహితారచన
బంగురుడయ్యె జగద్ధితంబుగన్

నా—అందులో 'నానారుచిరార్థ సూక్తినిధి' నానారాని, మిగతా పద్యమంతా ఆయన్దే.

న—అట్లాటి నియమాలు పెట్టుకోవడం, విద్వన్మహోపాధ్యాయుడైన వ్యాసమహాముని సారస్యధనం బీరువోకుండా పట్టుకోవడం, పరమపద్ధతిగా నుండబట్టి, కావ్యం మరింత భారమైంది

నే—ఆపద్యంలో 'ప్రసన్నకథాకవితార్థయుక్తితో' నంటే కథకంజ్లకుగట్టినట్టని అర్థంకాబోలు? 'అక్షరరమ్యతనాదరింప' నంటే యేమిటా అని?

నా—ఎల్లప్పుడు రమ్యంగావుందని ఆదరించదగ్గదని, వ్యాకరణదోషరహితమైంది కాబట్టి ఆదరించదగ్గదనీ.

నే—నన్నయభట్టీయం గూర్చిన వారు వ్రాయదగ్గమాటన్నారు. తమకు వాగనుశాసన బిరుదం రాజరాజనరేంద్రులవారే ప్రసాదించారా.

న—(ఆశ్చర్యంతో) ఏమిటీ! బిరుదా! శ్రీవారిచ్చారా! బిరుదేమిటి, శ్రీ వారేమిటి!?

నే—(ఆశ్చర్యంతో) అదేమయ్యా అట్లా గంతూగు! తమకాబిరుదులేదా, శ్రీవారిచ్చింది కాదా?!

న—నారాయణా, ఏమిటి! (నాతో) కవులకు బిరుదులేమిటోయ్! కవియనే బిరుదు చాలదు? అదివూరికేవస్తుందా? నేనెన్నడు కవినని కూడా అనుకోలేదే.

నే—అదేమిటండీ! మా కాలంలో బిరుదు లేని కవి ఒక్కడూ లేడే!

నా—అంటేకవిశబ్దం వ్యర్థపదమైంద న్న మాట! ఎట్లాటి పుస్తకమైనాసరే పుస్తకం వ్రాశిన వాడెల్లా కవన్నమాట! బాగుందిసరలి!

నే—(ఆశ్చర్యంతో) అదేమిటండి నారాయణభట్టుగారు? పుస్తకం రాయడం మాటలా.

నా—అబ్బే యెట్లాగౌతుంది? అపసంకుదుగ్చుకుని కూర్చోవాలి. కాగితాలు పట్టుకోవాలి, సిరాబుడ్డిలో కలంముంచాలి, వ్రాయాలి, సామాన్యపుపనా, ఆ కష్టానికి బిరుదు లేకుంటే యెట్లా? ఆంధ్రలోకమంతా ఆదరించనప్పుడు చివర కేపదిమంది అభిమానులైనా ఆదరించి ఒక మహాసభాసమావేశంచేసి యేదేనొక బిరుదియ్యకుంటే పడ్డకష్టమంతా వృథాగాదూ?

నే—తమరు వెక్కిరిస్తున్నారు.

నా—అబ్బే, ఉన్నమాటచెప్పా.

న—అసలు బిరుదులెందుకు నాయనా, కవి అనే పేరుచాలదూ? అది తేలికగా లభిస్తుందా? ఇంతకు ఈ విషయం మా అనుభవంలోది కాదు. మా తర్వాతవచ్చినవారికిది బాగా అనుభవం. అట్లా బిరుదులిచ్చినవారు ఏ చక్రవర్తులో, సంస్థాధీశ్వరులై యుండేవారు. వారి ఆస్థానాలో మహాపండితులుండేవారు. వారిలోకల్లా నుద్దండులైనవానికో, కాకుంటే బైటనుంచి వచ్చి కవిత్వంలోనో శాస్త్రాలలోనో అక్కడి వారినందరిని ఓడించినవానికో అందరి యనుమతి మీద బిరుదులిచ్చేవారు. ఆ మహాస్థానంలో బిరుదిచ్చారంటే యందలి వారి ప్రతిభ ఆంధ్రలోకానికంతా విదితంగాబట్టి సర్వజనాంగీకారమయ్యేది.

నే—చిత్తం. తమర్థిష్టుడు గూర్చాడుతూంటే జ్ఞాపకమొస్తుంది. తమరు రెండుపాళ్లు సంస్కృతం, ఒకపాలు తెలుగువాడా రనుకుంటారు నిజమేనా?

నా—ఇదుగో నీ సేరేమిటో యెరగనుగాని, యేమిటా ప్రశ్న?

న—ఉండవయ్యా నారాయణా! తోచిన సందేహాలన్నీ అడగనీ. నీ సందేహం నివర్తి చేస్తాను. అంతకుముందొక చిన్నప్రశ్న వేస్తా. నీవు మాట్లాడేటప్పుడు దానిసమాధానంలో నీ సందేహ నివర్తిమిడుంది. నీవు ధారాళంగా మాట్లాడేటప్పుడు, వ్రాసేటప్పుడు సంస్కృత మెక్కువ వాడుదాం, తెలుగెక్కువ వాడుదామనుకుంటావా?

నేను—(కొంచెముంది) అనుకోను.

న—అనుకోవుగదా; ధారాళంగా జెప్పే కవిత్వంలో కవిగూడా అట్లాగే అనుకోడు. వాడికున్న వాగ్సామగ్రి, భావావేశాన్నిబట్టి, భాషనగ్గుకొస్తుంది. వాడికి తాను సంస్కృతమెక్కువ వాడుకున్నా, తెలుగెక్కువ వాడుకున్నా నా అన్న యోచనలోచడు. అట్లా యోజించివ్రాస్తే కవిత్వంసాగక, అతుకులమారి వ్రాత బయల్దేరుతుంది.

నే—దాన్నిబట్టి తర్వాతివాండ్లా యాకవుల పాండిత్య నిర్ణయంచేయడానికి వీలవుతుందాంటి?

న—వీలుకాదని నామతం: సంస్కృత పదాలెక్కువ వాడిన కవి కావ్యంలో పరిపూర్ణ ప్రజ్ఞుండొచ్చు. తెలుగెక్కువ వాడినవానికి సంస్కృతంలో పూర్ణప్రజ్ఞుండొచ్చు. ఈసందర్భంలో నింకొకభేదంగూడా గమనించాలి: రెంటిలో నించిత్ప్రజ్ఞావంతులైనవారూ చక్కని కవిత్వం చెప్పగలరు. కవిత్వం పూర్వజన్మ సంస్కారం. ఆవేశాశ్రయం; ఇది కవిత్వ వేదాంతమౌతుంది.

నే—చిత్తం బోధమైంది. స్వామీ తమరు వైదీకులా నియోగులా?

నా—(ముసిముసినవ్వులు నవ్వుచుండును)

న—అని మీకాలంలో వాండ్లు వివాదపడి చివరకు ప్రాణాలు విసిగి కాబోలు, ఊరుకోవడ మెరుగున్నా. ఆ ఘర్షణకు శాఖాభిమానం కారణం. వైదీకులు నేను వైదీకినని, నియోగులు నేను నియోగినని సిద్ధాంతం చెయ్యడానికి పడ్డ పాట్లన్నీ విని తెగనవ్వుకునేవాణ్ణి. మా నారాయణం మండిపడేవాడు. దాని నిజం చెప్తాను. మా కాలంలోనున్న బ్రాహ్మణజాతిలో నియోగి వైదీకి భేదాలులేవు. గౌక్య, ఛాందస భేదాలుండేవి. గౌక్యులంటే రాజకీయాల్లో వ్యవహరించేవారు. ఛాందసులంటే, ఛాందసశబ్దాని కిప్పటి మీ అపార్థం లేదు - ఛాందసుడంటే వేదసంబంధమైన ఆచారాలవలంబిస్తూ, అతి శ్రోత్రియంగా నుండేవారని అర్థం-వాండ్లసాంప్రదాయాలనుబట్టి తర్వాత నియోగులు వైదీకులు బయలుదేరారు. వ్యవహారంలో కొంతటక్కరితనం తప్పదు కాబట్టి తరతరాలటక్కరితనం జీర్ణించి నియోగులంతా టక్కర్లని, వైదికులంతా కల్లాకపటమెరక్కుండా తరతరాలుండడంచేత తెల్లనివన్నీ పాలనుకునే వెర్రివారని, ఛాందసులని, వ్యవహారంలో నిలబడ్డాయి. ఇక ప్రకృతం; నాకు గౌక్యప్రజ్ఞున్నా నేను శ్రోత్రియుణ్ణి.

నే—చక్కగా జెప్పారు. ఒక్కసందేహముంది. అడిగితే కోపమొస్తుందేమో నని ఝడుసుస్తున్నా.

న—అడగవయ్యా నాయనా కొంతెతనానికిగాకుండా తెలుసుకోవాలని అడిగే మాటకు కోపంవచ్చేవాడు ప్రజ్ఞావంతుడు కాడనే మతం వాణ్ణి నేను.

నే—అయితే సాహసిస్తా. అథర్వణా—

నా— ఆ అడుసు. అథర్వణావాణ్ణు భారతం వ్రాసాడని, అది నన్నయ్యవ్రాస్తున్న భారతం కంటే బాగుందని, దాని కీర్తి వ్యాపించింది అతడింట్లో లేనపుడతనింటిని నన్నయ పరశురామప్రీతి చేయించి దాన్లోనున్న భారతాన్ని నాశనం చేసాడనీకాదూ? నీ వడగబోయేది? తర్వాతవాండ్ల పుణ్యమాని, అతడింట్లో లేనపుడన్నాగుకాని, యే రాత్రివేళో జేసి, వైటికి పారిపోమొస్తున్నవాణ్ణి కాళ్ళూ చేతులూ కట్టి ఆ మంటలో దహనం చేసాడన్నాగుకాగు. అట్లా వుంటుంది యీర్ష్యాసూయ ల్లుడక. అట్లా అనుమానించే ప్రభువులంతా ఒక ఆలోచన జేయరెందుకనో! నన్నయ కవిత్వంకంటే అతని కవిత్వం బాగుంటేకాను ఈర్ష్యాను, పైనా గొడవాను? ఏదీ అతని పద్యమంటూ వొకటి చదువుతుంటారే నీ కొచ్చునా అది.

నే—వొచ్చు.

న—పస్తె చదువు చూద్దాం.

నే-శా. తృష్ణాతంకు నిబద్ధ బుద్ధులను రా
ధేయాదులంగూడి శ్రీ
కృష్ణున్ కేవల మర్త్యుగా దలచి మ
ర్దింపంగ నుత్సాహ వ
ర్షిష్ణుండయ్యె సుయోధనుం డొకట, ధా
త్రీనాథ యాలింపుమా
ఉష్ణీషంబున గట్టపచ్చన మద
వ్యూహోగ్ర పుండ్రాలమున్.

న—అది గదా పద్యం. ఒక కవి వ్రాసిన గ్రంథాల్లో మిన్నైనదే నిలిచేటట్లు, పద్యాల్లో గూడా మిన్నైనవే నిలుస్తాయనే ధర్మాన్ననుసరిస్తే, నిది అవార్డ్ మంచిపద్యాల్లో కొకటై యుండాలికదా? ఆ కవిత్వంలో ధారాళత్వ, పదజాటిల్యం, భావోన్మేషం నన్నయ కవిత్వంలో నా మూడు లక్షణాలు పోల్చిచూడగల రసికులకు ఈర్ష్యాసూయ లేంక నుండాలో తెలియకపోదని సమాధానమిస్తే నీ సందేహం తీరకపోదు. "మర్దింపంగ"నని మా నన్నయ్య యే యవస్థలోనుప్రయోగించడు. ఇట్లాంటి అపవాదు ఇతని కర్మవశాన దాపరించింది. ఇంతకన్న నీ యేయ్యా విషయాన్ని గురించి మేము ప్రసంగించం.

నే—పొనీండి. కోపమొస్తుందేమోనని ఝుండేఝుడిసా. ఇంకొక విషయమడుగుతా చెప్పండి. కవిత్వం చెప్పడ మెందుకు?

నా—మా నన్నయ తన నన్నయభట్టీయంలో "పరోపకారార్థం కావ్యం"అన్నాడు. కవిత్వం చెప్పడం పరోపకారంకొరకు.

నే—అంకురార్పణకా, కవిసోత్కర్షకొరకా?

నా—ఏం శంకలు చేస్తావు నాయనా? పని వాడికి తన పనితనంవల్ల కలిగే సోత్కర్ష తప్పుతుందా? అది పరమావధిగా బెట్టుకోవడమేమి ధర్మం? సోత్కర్ష వ్యక్తికి సంబంధించింది. కావ్యం, కవిత్వం, దేశానికి సంఘానికి, సంబంధించినవి. అట్లాటప్పుడు దేశసంఘోత్కర్షపరమావధి చేసుకోవడం ధర్మంగాని, ఎవడో కవి యేమూలోకూర్చుని నాఉత్కర్ష కోసం చెబుతున్నా ఇష్టమైతే వినండి, లేకపోతే మానండంటే, యేం సాధ్యం? అయితే అట్లాటి గమనీయంబెట్టుకొని వ్రాసినా అది రాణించవచ్చు. ఎప్పుడు రాణిస్తుందంటే పదిమందికినచ్చి యేదోవిధంగా నుపకరించేటప్పుడే రాణిస్తుంది. ఇదంతా సూక్ష్మంగా దోచే, స్థూలంగా పరోపకారార్థం కావ్యమన్నాడు మా వాడు.

న—నాయనా నేనింకా విపులంజేస్తాను. ఈసందర్భంలో పరోపకారం రెండురకాల జరగొచ్చు. నీతిబోధకంగానైనా చదువరుల హృద్యకరంగానైనా జరగొచ్చు. ఏదోగొప్పకథనో చిన్నకథనో తీసుకుని, ఏదో పాపం తాత్కాలికంగా సాగినా, కొంతకాలం జరిగేవరకు పంకపోదని, తనకున్న శక్తిసామర్థ్యాల వినియోగించి కవి వ్రాయవచ్చు: లేకుంటే పాపమో పుణ్యమో యేదో కథలో నిమిత్తి చదువుకునేవాండ్లా హా యనుకునేటట్లు రచింపవచ్చు. అయితే ఆ యూహా యెటువంటిది? తాత్కాలికంగా మన మనేకవిషయాల కాహా యంటున్నాం. అట్లాటి ఆహా, కొన్నిపట్ల మనసం జేసుకున్నపుడల్లా యనుపించి మొదటి సంతోషాన్ని ఆనందం దశకెత్తుతుంది. అట్టి యానందాన్ని కవి కలిగిస్తూనే వుంటాడు. అట్లా కలిగించేవాడే కవి. అట్లాటి ఆనందాన్ని కల్పించడంకూడా పరోపకారం చేయడమే. ఇక్కడొక్క భేదం గుర్తించాలి. అట్లాటి ఆనందం మంచి విషయాల్నుగురించా, చెడ్డవిషయాల్నుగురించా అని. ఈ శంకతుంటరితనానికి పట్టు. చెడ్డవిషయాల వర్ణనవల్ల కలిగే ఆనందం పూజనీయం కాదని కొంచెం విచారించగల ప్రతిభ్యక్తికి విశదమే. స్త్రీలోలత జరిగినంతవరకు ఆనందాన్ని కలిగిస్తుంది. కాబట్టి ఒకచక్కని జండర్నీసుకుని వారి శృంగారచేష్టలన్నిటిని చదువరుల శరీరాలు గగుర్పొడిచేట్లు వర్ణించగల శక్తిగలవారు వ్రాస్తున్నారు. కాని

(22 వ పేజీ చూడుడు)

శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగారు

(భారత ప్రభుత్వపు మంత్రివర్గములో కొత్త మంత్రిగా నియమింపబడి మొన్న మొన్ననే అధికార స్వీకారము చేసినారు.)

సంపాదకీయములు

అమరావతీ శిల్పములు

ఆర్యా,

లండను నగరములోని ఇండియా తాలూకు వస్తుసామగ్రి నంతనూ ఇండియాకు పంపివేస్తారట. అట్లు పంపివేసేసందర్భములో హిందూ దేశపు ప్రభుత్వములవారు జాగ్రత్త పడవలసిన విషయములు చాలా ఉన్నవి. మద్రాసు ప్రభుత్వమువారు మరీ జాగ్రత్త వహింపవలసి యున్నది లండన్ నగరమున అమరావతీ శిల్పములు మొదలయిన యమూల్య వస్తువులు మదరాసు రాష్ట్రమునకు సంబంధించినవి చాలా ఉన్నవి. వాటి నన్నింటినీ కోరి మదరాసు రాష్ట్రమునకు తెప్పించుకో వలసియున్నది. అమరావతీ శిల్పములన్నీ మదరాసు నగరమున గాక బెజవాడలో మ్యూజియము పెంపొందించి అక్కడ సురక్షితపఱుపవలెను. రెండేండ్ల క్రిందట నే మదరాసు మ్యూజియములో ఉన్న అమరావతీ శిల్పములు ఉప్పుటేరి పోతున్నవనీ, శిల్పసౌందర్యము చెడిపోతున్నదనీ, విజ్ఞులీవిషయము పరిశీలించి యాథార్థ్యమును గుర్తించి ఆ శిలాశిల్పము లన్నింటినీ అమరావతికో, బెజవాడకో, చేర్చించుట ముఖ్యమనీ ఆంధ్ర పత్రికలో వ్రాసియుంటిని. ఆ విషయమున నెవరూ పనిగొన్నట్లు గానరాలేదు. లండన్ నుండి రప్పించవలసిన శిలాశిల్పములు మరల మదరాసులో చేర్చుట పైకారణముచే మంచిదిగాదు. మద్రాసులోని శిలాశిల్పములకు చెరుపు కలుగకుండ కాపాడు తీరు కలిగేదేని చిక్కుండదు. లేదేని బెజవాడలో గొప్పమ్యూజియమును నిర్మించుట, ఈశిల్పముల నన్నింటినీ అక్కడికి చేర్పించుట అతిముఖ్యము.

మఱిన్నీ లండన్ నగరమున ఇండియాఆఫీసులో సంస్కృతాంధ్ర ద్రవిడాది దేశభాషా గ్రంథములు ముద్రితములు, అముద్రితములు గూడ చాలా ముఖ్యమయినవి ఉన్నవి. వానిని ఢిల్లీనగరమునకు పంపుదురేమో! అట్లుపంపుట జరుగునేని, దేశభాషాగ్రంథముల నయినా ఆంధ్రరాష్ట్రీయులకు కూడా తెప్పించుకొనుట శ్రేయస్కరమగును.

తిరుపతి: వేటూరి ప్రభాకరశాస్త్రి

* * *

ఆంధ్రరాష్ట్రము: రాయలసీమ

ఆర్యా,

19వ ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ ఈ నెలలో మద్రాసులో జరిగిన సందర్భములో, ప్రత్యేక రాయలసీమ రాష్ట్రవాదము కూడ బయలుదేరినది. కాని, రాయలసీమజ్రాసామాన్యానికి ఆంధ్రరాష్ట్ర నిర్మాణముపైగాని, ప్రత్యేకరాయలసీమ రాష్ట్ర నిర్మాణముపైగావి ఆసక్తిలేదు. ఏలన, ఇదివరకు రాష్ట్రసాధన ప్రయోజనములను గురించి ప్రజాభిప్రాయము కనుగొన్న వారే లేరు. కొందరువ్యక్తులు, తమ రాజకీయ సాధనముల కొఱకు, నిజమైన ప్రజాభిప్రాయమును కనుగొనకనే, తల కొకవిధముగ మాటలాడుచున్నారు. వీరి స్వంతాభిప్రాయమే సామన్య ప్రజాభిప్రాయమని ఎవరు కూడ భ్రమపడరాదు. కావున, రాయలసీమ నాయకులన బడువారు, ప్రత్యేకముగ రాయలసీమ సభను జరిపించి, నిజమైన ప్రజాభిప్రాయము కనుగొనునంతవరకు వట్టి వాగ్వాదములవలన ప్రయోజనము లేదని గుర్తించి తత్ప్రయత్నమునకై నడుము గట్టు దురని కోరుచున్నాము.

వెల్లాల కృష్ణమూర్తి.
వై. వీరయ్య గుప్త
రాయచోటి: జి. యస్. శాస్త్రి

కాంగ్రెసుయోధులకు యీనాములు

ఆర్యా,

దేశము కొరకై త్యాగము జేసినవారికి కృతజ్ఞతాపూర్వకముగ యీనామాలు యిచ్చుట యుక్తమే. అయితే ఆ యీనాము పార్టీబలము కొరకైనట్లు ఉండరాదు. "కాంగ్రెసు మహాసంస్థ సేనలకొరకే"అను" మూలసూత్రమునకు ఏమాత్రమును భంగముకలిగించునదిగ అసలే ఉండరాదు. ఇప్పుడు సంకల్పించిన జమీందారీ చట్టమును "స్థిరంచువానిదేభూమి" అనుప్రజలు పరిగణింపు చున్నారు. ఉత్కృష్ట సూత్రము ఆచరణలోకి తెచ్చుటకు మొదటిమెట్టుగ భూమినిగురి చిన రాజ్యవిధానము అంతయు ఆ యుత్తమ ఆదర్శమునకు సాధనగ నడువవలెను. ఇప్పటివలె స్వయముగ సాగుచేయక, తమ భూముల యితరుల కిచ్చి అందుండి సాధ్యమైనంత సారము పీల్చి బ్రతుకు సోమారిభూస్వాములవలెగాక, స్వయముగ కష్టించి సాగుచేయువారగునెడల, అట్టి కాంగ్రెసు యోధులకు యీనాములు యిచ్చుటకు యెట్టి అభ్యంతరమును ఉండదు సరేగదా, అందరును సంతసి తురు.

ఒకసంగతి అందరును అంగీకరింతురు. కాంగ్రెసు ఉద్యమము మధ్య తరగతి ప్రజలలోనికి మాత్రమే వ్యాపించినదిగాని, గ్రామములలో నూటికి యెనుబది కంటే యెక్కువగనున్న పాటకపు జనమును యెంతమాత్రము అంటలేదనుట దాదాపు నిర్వివాద అంశము. అందునుబట్టి ప్రభుత్వము యిచ్చు యీనాములు, యింట్లోకూర్చుని 'బాపన వ్యవసాయము' చేయు సోమారులకే చెందునని ప్రజల భయసంకోచములు. కనుక, దేశాభిమానమునకు పారితోషికముగ కవిధముగ కాంగ్రెసు యోధులకు ముట్టజెప్పుట యుక్తము. అటుగాక నాగలి మెగము- ముక్కు తెలియని మధ్యతరగతివారికిని, స్వయముగ కష్టింపని వారికిని భూమి చెందజేయుటవల్ల మనకాంగ్రెసు ప్రజాప్రభుత్వము తమ యధికారమును అక్రమముగ వినియోగించినట్లు కష్టజీవులలో భావము వ్యాపింపగలదు. అట్టి భావవ్యాపకము యెవ్వరికిని శ్రేయస్కరము కాదు.

గుడివాడ: గూడూరి రామచంద్రుడు

* * *

గృహనిర్మాణ వ్యవసాయ పనిముట్లు

ఆర్యా,

గృహనిర్మాతలు, రైతులు తమకు కావలసిన పనిముట్లు దొరకక యిబ్బంది పడుతున్నారు. ప్రభుత్వమునకు దరఖాస్తులు పెట్టుకొన్నను లాభము కనిపించుటలేదు కాకినాడ నుండి దరఖాస్తు చేసినవానికి తూత్తుకుడిలోను, చెన్నపట్టణము నుండి దరఖాస్తు చేసినవానికి విశాఖపట్టణములోను పర్మిట్ల నిచ్చుచున్నారు. ఈపర్మిటు రైతులను, గృహనిర్మాతల్లను మరింత యిబ్బంది పెట్టుచున్నవి. ఈ బాధలను తప్పించుకొను నుద్దేశముతో ఒక సంఘమును స్థాపించి దానిద్వారా ప్రభుత్వముమీద వత్తిడితీసికొని వచ్చుటకు రాజమండ్రిలో 'దిసర్కార్సుఅయిరన్ అండుస్టీలు కన్స్యూమర్సు అసోసియేషన్' (సర్కారుపిల్లల ఇనుము ఉక్కు వినియోగదారుల సంఘము) నొకదానిని స్థాపించుటకు నిశ్చయింపబడినది. కనుక కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి, విశాఖ, జిల్లాలలోని లోగడ దరఖాస్తుదారులనూ, యికముందు దరఖాస్తు చేయదలచిన వారునూ యీ సంఘంద్వారా తమ అవసరముల తీర్చుకొనవలసినదిగా కోరుతున్నాను.

రాజమండ్రి. కోవెల శ్రీరంగాచార్యులు

గొప్పవారితో గుసగుసలు

(10-వ పేజీ తరువాయి)

దానిరసం కావువిన్నోదానికి మల్లే సశాశ్వతం అటువంటిదిగాక ఏమంచి కావ్యాన్నో దివ్యంగా వర్ణించి చదువరుల కానందం గలిగించవచ్చు. ఇది సద్యశస్సువలె చిరస్థాయి. కాబట్టి క్షణభంగురసుఖాసక్తి యెట్లు విసర్జనీయమో అట్లే శాశ్వతానందవిభూతి పరిగ్రహణీయం. కావున కవి అట్టి యానందాన్ని సమకూర్చేటట్లు పాటుపడవచ్చు. నాయనా, దీన్లో నింకా నెన్నో విభేదాలున్నాయ్. కొంచెంవిచారిస్తే నీకే తెలుస్తాయ్. సూక్ష్మాలకేం, వాటినన్నిటినీ చర్చించాలంటే బహుకాలం బట్టకపోదు. స్థూలంగా జెబుతా. పనికిమాలినపని పనికిరాదని యీనన్నయ్య చెప్పనక్కర్లా: ఏ మూర్ఖుడైనా నెబుతాడు. పనికొచ్చేపనిజ న సమ్మతమని అందరు వొప్పుకుంటారు. కవిత్వంగూడా పదిమందికి నచ్చేటట్లు పనికొచ్చేటట్లు వుండాలి. అదే మా సూత్రం.

నే—అయితే యెరక్కడుగుతాను. కేవల శిల్పసౌందర్యాని కవకాశంలేదా కవిత్వంలో?

న—ఏమిటి! శిల్ప సౌందర్యమా! కవిత్వంలో శిల్పసౌందర్యమేమిటి?! నాకర్థంకాలా!

నే—అదేమ య్యా, అట్లాగంటారు! మావాండ్లంతా కవిత శిల్పమని వాడుతూంటే;

న—ఔనాను మరచిపోయినా, పెద్దవాణ్ణైనాను.

నే నెరుగున్నంతవరకు (శిలయాపాతీతి శిల్పం) ఒక శిలావిగ్రహ నిర్మాణానికే వ్యవహారం ఓహో! దాన్లో నున్న నిర్మాణ చమత్కృతిని శిల్పమంటున్నారు కాబోలు. సరే! నీశంకే మిటి; కేవలం నిర్మాణచమత్కారమనిపించే కవిత్వానికి, అంటే పరోపకారమే ప్రధానోద్దేశంగా వెల్వడనికవిత్వానికి తావులేదా అని కదూ? ఇది కొంచెం చిక్కుప్రశ్నేగాని సమాధానం తేలికే. కేవల సౌందర్య ప్రదర్శనమే అవధిగా పెట్టుకునిచెప్పిన సత్కవిత్వం ఆదరణీయమే. కాని అట్లాటిసౌందర్య ప్రకటనంమటుకు పరోపకారంకాదూ? అది పదిమందికనచ్చి ఉపకరించదూ! ఇంతకు ఈ గొడవంతా ఊసుబోకబయలుదేరింది. ఇట్లా వ్రాద్దామట్లా వ్రాద్దామనివ్రాసే కవి త్వంరాణించదేమో? ఏదో కథావస్తువును ధీసుకొని దాన్ని అందంగా సాగిస్తూ ఎప్పటికప్పుడు పొడసూపే భావనోద్రేకంతోనే కవి కవిత్వం చెప్తాడనుకుంటా. కాని ప్రత్యేకించి యిది అది, యిట్టిది అట్టిది అని నిర్ణయింప సాహసించే విమర్శనావేశం కవికుండదేమో నని సందేహం.

నే—ఈ విషయాన్ని గురించి మనవాండ్లిప్పుడనుకునేది మంచిదేనా?

న—దానికి సమాధానం పైదాన్లో నిమిడివుంది. ఇది భాషాప్రపంచ విషయం. దాన్లో నిదమిద్ధమని సిద్ధాంతం చేయడం పట్టి సాహసం. భాష ఒక చెట్టువంటిది. ఒక చెట్టుకొమ్మలన్నీ ఒకమాదిరిగా నుండవు. గాలి తాకిడిచేతగాని, భూమిలోనుంచి చెట్టు లాక్కునే సామగ్రి భేదంచేతగాని మరే కారణంచేతగాని దాని కొమ్మలు రకరకాలుగా పరిణమిస్తాయి. అట్లాగే కవుల ప్రతిపత్తి భేదాలనుబట్టి కవిత్వం బయలుదేరుతుంది. ఇప్పటి మనవాండ్ల విషయంలో నాకు రెండే కోరతలు. ఒక్కశుద్ధిగాండే కవిత్వం చెప్పడ మారంభిస్తారు. విదేశపంథలను వ్యవహారాన్ని ఎంతవరకు మన కుపకరిస్తాయా యని విచారించకుండా రచిస్తారు. గ్రొత్తలు మన భాషాప్రపంచానికి పనికిరావనడంలా. నేను వాటిని స్వీకరించేటప్పుడు అవికూడా ఆంధ్రత్వాన్ని చెందేటట్లు చేయాలంటున్నా.

నే—ఆ ఆంధ్రత్వ మెట్లా అమర్తుందండీ?

న—అట్లాగడుగు. ఆంధ్రత్వమంటే యేమిటో అర్థం చేసుకుంటే తప్పకమర్తుంది. ఇది ఆంధ్రత్వమని నిర్ణయించడం కష్టం: నేను అంటే నేమిటో నిర్ణయించన మెట్లాటిదో నదీ అట్లాటిదే. అయితే అది అర్థమయ్యేమార్గం చూపించవచ్చు. గ్రంథావలోకనం ప్రతిభావంతులైన పెద్దల సాంగత్యం చేయాలి. ఆయాకాలములందలి ఆంధ్రలక్షణభేదాలను గుర్తించాలి. మనకున్న మేధాసంపత్తితో నీనాటి ఆంధ్రలోకంలో నా లక్షణా లెంతవరకున్నాయో ఇతర సంపర్కాలచేత నెట్లామారెయో గమనించాలి. ఇట్లాటిదికదా యిప్పటికి నిలిచివున్న ఆంధ్రత్వమని గ్రహించాలి. మనం గ్రహించబోయే గ్రొత్తలకు దాని తొడుగు తొడగాలి.

నే—చిత్తం. గ్రొత్తలు సృష్టించే అధికారం కవికి లేదా.

న—అదేమిటా సందేహం. తప్పక వుంది. కాని అంతటికవి యెప్పుడూ అవతరిస్తూంటాడా? ఎన్నడో ఒకసారి యే భాసుడో కాళిదాసుగా ఉదయిస్తాడు. గ్రొత్తసృష్టి చేస్తాడు. అందుకని ప్రతిసంత నేను చేస్తానని విశ్వామిత్రసృష్టిచేస్తే యెట్లా. అట్లాటి యత్నం విదేశాచారాల్ను మన మవలంబించినట్లే నెక్కరింతగా, తెచ్చిపెట్టుకున్నమాదిరిగా, అరువు సొమ్ముగా వుంటుంది.

నా—ఏ గ్రొత్త లవలంబించినా మన సాంప్రదాయమ్లో నిమిడ్చి యివి మనవే నాయని తోచేట్లు చేస్తే యేచిక్కూ వుండదు. అతికించినా అతుక్కనపడకుండా నతికించాలి. భాషా, పాతవన్ను పనికిమాల్ని, వనుకుని గ్రొత్తల ననుసరించడం కుంచిదికాదని మావంటివాండ్లు మనాల్నివుంటం నేలవిడిచి సాము ఎంతసేపు చేయగలం, దాన్లో అంద మేముంటుంది?

నే—తమరిద్దరు చెప్పేది బహుసమంజసంగా వుంది. ఇక నొక్కసందేహం-నన్నయభట్టలవారు ఘట్టు ఏమిటండీ.

నా—నీసందేహం బంగారంగాను. అంధ్రబ్రాహ్మలు తగిలించుకునే తోక. అదేమంటే ఘట్టవుతుంది. పోనుపోను శాస్త్రి, శర్మ, రావు పంతులు అవుతుంది. దాన్లో పెద్దవిశేషమేమీ లేదు.

నే—శ్రోత్రియులకు వ్యవహారంలో తాళ్ళ బ్రాహ్మలకు సంబంధబాంధవ్యాలున్నాయ.

నా—ఊసుగూడదని నియమాలులేవు. వ్యవహారంలో దిరిగేవారికి ఆచారలోపం సంక్రమించకతప్పదు కాబట్టి పట్టువల కలవాండ్లు సహపంక్తి కొప్పుకున్నా సంబంధాలు కొంచెం వర కంగీకరించరు. పోనుపోను వీరిమారి సంస్కృతెక్కువయే కొద్దీ, సంబంధవిసర్జనం అవాగమవుతుంది. ఈకాలంలో వాటిని పాటించకుండా నడకసాగుతూంది. ధర్మందేశకాలపాత్రాశ్రయం. దాన్లో నిట్లాగట్లాగనే నిర్ణయం మాగ్ధ్యమాతుం దేమోనని సందేహం.

నే—మరొక్కటి. దాన్లో ఆపుతాగాని అడిగితే మళ్లీ కోపమెస్తుందేమోనని వెనుకాడుతున్నా.

నా—ఇందాక అట్లాగే అన్నావు. తెలియకడిగితే కోపమెందుకయ్యా. ఈ యేహ్యాపు విషయ మింతకన్నా ప్రసంగించమని అంటే మర్యాదలక్షణం చెప్పాగాని కోపం లేదు. అడుగు.

నే—చిత్తం. భీమకవి రాఘవపాండవీయం-

నా—నన్నయ్యా, అనుష్ఠానమయ్యమైనది కెళ్దాం రా. నాయనా ఆవిషయం తరువాత మాట్లాడుదాం. నీవుకూడారా స్నానంచేసినవద్ద వగాని.

నిమ్మ.



శిశుపోషణి

అజీర్ణ విరోచనములను, వాంతులను, సర్వవిధ వాయువులను బాగుచేసి బలహీనులను బలవంతులుగా చేయును.

వివరములకు:
భిషగ్ శిరోమణి వి. కృష్ణమాచార్యులు.
L.A.M.& S. శిశుపోషణిడిపో, కర్నూలు.